ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 16 జనవరి 2026 www.prajaswaramdailly.com 3 PM

# చిప్స్ కావాలి ..

## సీఎం చెవిలో బాలుడి బుజ్జి మాట

## చిరునవ్వులు చిందించిన ఆదిత్యనాథ్

**లక్నో, ప్రజాస్వరం**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో సరదా సంఘటన చోటుచేసుకుంది.ఆ



సమయంలో అక్కడ ఉన్న ఓ చిన్నారిని దగ్గరకు పిలిచి మాట్లాడుతూ.. ఏం కావాలని అడిగారు. వేంటనే ఆ బుడతడు ముఖ్యమంత్రికి దగ్గరగా వెళ్లి చెవిలో చిన్నగా చిప్స్ కావాలని అడగడంతో.. ఆయన చిరునవ్వులు చిందించారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గోరఖ్ పూర్ ..గోరఖ్ నాథ్ ఆలయంలో నిర్వహించిన వార్షిక కిచిడీ మేళాలో పాల్గొన్న ఆదిత్యనాథ్ దేవుడికి అక్కడి సంప్రదాయం ప్రకారం కిచిడీని సమర్పించారు.

ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం

# నాలుగు వారాల గడువు

## ఇప్పటివరకు ఏడుగురు ఎమ్మెల్యేల విచారణ, తీర్పు వెలువరించారన్న.. న్యాయవాది

**ఢిల్లీ:**

ఎమ్మెల్యేల అనరత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగిరిది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. ఇప్పటి వరకు ఏడుగురు ఎమ్మెల్యేలపై విచారణ జరిపి.. తీర్పు వెలువరించారని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో స్పీకర్ విఫల మయ్యారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మిగతా ఎమ్మెల్యేల విచారణకు అత్యున్నత న్యాయస్థానం 4 వారాల గడువు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో



# 20న బీజేపీకి కొత్తసారథి

**ఢిల్లీ, ప్రజాస్వరం**



బీజేపీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని బీజేపీ శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి ఈనెల 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటిం చనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించ వచ్చని లక్ష్మణ్ తెలిపారు. అదేరోజు సాయంత్రం 5-6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ ప్రక్రియంతా భాజపా ప్రధాన కార్యాలయంలో జరగనుంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ప్రజాస్వరం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభాకర్ రావు ఇంటరాగేషన్ ఇంకెంతకాలం కొనసాగిస్తారు త్వరగా పూర్తి చేయండని తెలిపింది. ఇప్పటికే రెండు వారాలకు కస్టడీకి అనుమతించాం అని చెప్పింది. మే నుంచి ఆయనకు అరెస్టు నుంచి రక్షణ కల్పించాం అని వ్యాఖ్యానించారు. కేసు దర్యాప్తు దృష్టిలో ఉంచుకొని , ఆర్టికల్ 142 కింద మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశామని తెలిపింది. ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రాన.. ప్రభాకర్ రావును విచారణకు పిలవరా? అని అడిగింది.





# గాదె ఇన్నయ్య తల్లి కన్నుమూత

హైదరాబాద్,ప్రజాస్వరం
మాజీ మావోయిస్టు, సామాజిక ఉద్యమకారుడు, 'మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమ' నిర్వాహకుడు గాదె ఇన్నయ్య తల్లి థెరిసమ్మ కన్నుమూశారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు రేపు జరగనున్నాయి. ఏడాదిగా ఇన్నయ్య తన తల్లి వద్దే ఉంటున్నారు. అయితే, ఎన్ఐఏ కేసులో ఇటీవలే ఇన్నయ్య అరెస్ట్ అయ్యారు. మావోయిస్టులకు అనుకూలంగా మాట్లాడుతూ ప్రజలను ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలతో ఆయనను ఉపా (యూఏపీఏ) చట్టం కింద అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లోని చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో, తన తల్లి చివరి చూపుకు ఆయనకు అవకాశం లభిస్తుందా? లేదా? అనే చర్చ జరుగుతోంది.

# మద్యం గ్లాస్ కోసం గొడవ

**అన్నను చంపిన తమ్ముడు**




హైదరాబాద్ , ప్రజాస్వరం
నగరంలో దారుణం చోటుచేసుకుంది. మద్యం గ్లాస్ కోసం అన్నను తమ్ముడు చంపాడు. నాచారం పీఎస్ పరిధిలో ఈ ఘటన జరిగింది. మూడంతస్తుల భవనం పైనుంచి అన్నను తమ్ముడు తోసేశాడు. వెంటనే స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.అర్ధరాత్రి మద్యం తాగే క్రమంలో గ్లాస్ కోసం గొడవ జరిగింది

# జల సంకల్పం

## చనాకా-కొరాటా పంప్ హౌస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్


## రూ.386.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు హాజరు

భోరాజ్ : చనాకా-కొరాటా పంప్ హౌస్ ను సీఎం రేవంత్ .. ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడి పర్యటిస్తున్నారు. పంప్ హౌస్ ను ప్రారంభించి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుసాపన చేయనున్నారు. సీఎం వెంట మంత్రులు త్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.







# హరీష్ రావును కలిసిన పురం మహేష్

**మనోహరాబాద్ (ప్రజాస్వరం ) :**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ రంగాయపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం తో కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ బీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడాలని హరీష్ రావు అన్నారని తెలిపారు..